విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 31 జులై 2025 8 పేజీలు



ప్రజలను దోమలు అల్లాడిస్తున్నాయి.. చికిటిపడితే చాలు చిందులేస్తున్నాయి... గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో దోమలు విజృంభిస్తున్నాయి... దోమలతో విషజ్వరాలు ఎక్కువై మృత్యువాత పడుతున్నారు...

- చీకటి పడితే చిందులే
- ఆదమరిస్తే మంచమే
- అల్లాడుతున్న ప్రజలు
- లోపించిన పారిశుధ్యం
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-ఏ కొండూరు: వామ్మో దోమలు వర్షాలతో పాటే దోమలు కూడా కుప్పలు తెప్పలుగా పుట్టుకువచ్చి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సాయంత్రం 6 దాటితే -మిగతా 2 లో ...

ఉధృతంగా కృష్ణమ్మ

- ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద
- 70 గేట్లు ఎత్తి.. లక్ష క్యూసెక్కులు విడుదల
- లోతట్టు ప్రాంతాలకు హెచ్చరికలు
- వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ / విజయవాడ కార్పొరేషన్ : ఎగువన భారీ వర్షాలు పడటంతో పులిచింతల నుంచి 60 వేల క్యూసెక్కులుకు పైగా వరద నీరు ప్రకాశం బ్యారేజీకి చేరుకుంది. వరద ఉధృతి రోజురోజుకు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలలో భాగంగా 70 గేట్లలో 10 గేట్లను 3 అడుగులు, 60 గేట్లను రెండు అడుగులు పైకి ఎత్తి లక్ష క్యూసెక్కుల వరద నీటిని కిందకు విడుదల చేస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వరదల నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, అధికారులను కూడా అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీశ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. అధికారుల నుంచి వరద నీటి ప్రవాహానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం నాటికి లక్ష క్యూసెక్కులకు, రెండు రోజుల్లో 3 లక్షల క్యూసెక్కులకు చేరుకునే

అవకాశముందని, ఈ నేపథ్యంలో కృష్ణానది పరీవా హక ప్రాంతాల్లో -మిగతా 2 లో ...

స్మార్ట్ మీటర్లను రద్దుచేయాలి

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ఏర్పాటు చేయాలనే ప్రయత్నాన్ని ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు నగరం పాత గుంటూరు అంకమ్మ తల్లి గుడిసెంటర్ వద్ద నుంచి ప్రజా అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆదానితో చేసుకున్నటువంటి చీకటి ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మెప్పు కోసమే ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై స్మార్ట్ మీటర్ల భారాన్ని మోపుతున్నారని, వేల కోట్ల రూపా

యలు ఆదానీ కంపెనీలకు లాభాలు చేకూర్చే పనిలో ఎన్డీఏ కూటమి ఉందని అన్నారు. ఇది అత్యంత దారుణమైన విషయమని అన్నారు సీఐటీయూ నగర కార్యదర్శి ముత్యాలరావు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ప్రకటన -మిగతా 2 లో ...

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం పని నిలిపివేసి నిరసన చేపట్టారు. మూడు సంవత్సరాల పిఎఫ్, ఈఎస్ఐ కాంట్రాక్టర్ జమ చేయలేదని, మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వివిధ రూపాలలో నిరసన కార్యక్రమం చేపట్టామని, అధికారులకు స్పందన కార్యక్రమంలో కూడా వినతి పత్రం ఇచ్చామని, కానీ -మిగతా 2 లో ...

పారిశుధ్యం మెరుగుపర్చాలి

గ్రామాల్లో పర్యటించిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర, తెనాలి : కొలకలూరు, ఖాజీపేట గ్రామాలలో బుధవారం మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఉదయాన్నే గ్రామానికి వచ్చిన మంత్రి పలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడ పారిశుధ్య పనులను పరిశీలించి -మిగతా 2 లో ...

5న సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించండి

మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రజలకు వ్యతిరేకంగా ఆమోదించిన విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. దీని ఫలితంగా అనేక రాష్ట్రాలలో ప్రధానంగా ముందుగా మన రాష్ట్రంలో అదాని తో కుదిరిన విద్యుత్ ఒప్పందాల ఫలితంగా మన జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కరెంటు వారమని

చెప్పుకొనుచు ప్రైవేటు ఆపరేటర్లు ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రతి ఇంటికి వస్తున్నారని ప్రజలు ఆ స్మార్ట్ మీటర్లను మీ ఇళ్లకు బిగించకుండా వ్యతిరేకించాలని అలా బిగించిన ఎడల స్మార్ట్ మీటర్లను పగలగొట్టేస్తామని వచ్చిన వారికి తెలపాలని ఆయన తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లు మన ఇళ్లకు బిగిస్తే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఈ మీటర్లు రోజులోని 24 గంటలలో పూటకొక రకంగా విద్యుత్ మీటర్ వేగం విద్యుత్ వాడకాన్ని బట్టి పెరుగుతుందని దానిని అదుపు చేసే విధానం మన వద్ద ఉండదని సెల్‌ఫోన్ రీఛార్జి చేసుకుంటే -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

స్మార్ట్ మీటర్లను రద్దుచేయాలి

ఇవ్వడం అత్యంత హాస్యాస్పదమని పూర్తిస్థాయిలో రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బన్నీ, అజయ్, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి జి.లక్ష్మి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి చెవుల పున్నయ్య, జగన్నాథం, పాత గుంటూరు సీపీఐ నాయకులు రాయల వెంకటేశ్వర్లు, కట్ట శ్రీనివాస్, రాగం చంద్రమౌళి, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, సీఐటీయూ నాయకులు నికల్సన్, శ్రీనివాసు, ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ, ఇఫ్టు నాయకులు మేకల రవి, రైతు కూలీ సంఘం నాయకులు నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మా న్యాయమైన సమస్యలు పరిష్కారం కాలేదని, తక్షణమే మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్జీఓ యూనియన్ నాయకులు బోయిన రాంబాబు కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కృష్ణాజిల్లా నాయకులు లింగం ఫిలిప్, ఏఐటియూసీ మచిలీపట్నం కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, అధ్యక్షులు జి.ప్రసాద్, కార్యదర్శి ఫణీంద్ర, జోసఫ్, జన్ను లక్ష్మి, ధనలక్ష్మి, కమల, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపర్చాలి

తక్షణమే పారిశుధ్యం పనులు మెరుగుపరచాలన్నారు. కొన్నిచోట్ల అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్య నిర్వహణ చూసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్లీన్ కొలకలూరు లక్ష్యంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కారానికి అధికారులకి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5న సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా

ఏ విధంగా రీఛార్జ్ అయిపోగానే సెల్ఫోన్ ఆగిపోతుందో ఆ విధంగా విద్యుత్ మీటర్ రీఛార్జి చేసుకోవలసి ఉంటుందని రీఛార్జ్ అయిపోగానే మన ఇంట్లో కరెంటు ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో మనం అగమ్య గోచరంగా ఉండవలసి వస్తుందని ఇంకా చాలా ఇబ్బందులు ఈ స్మార్ట్ మీటర్లలో ఉన్నాయని ఆయన తెలిపారు. సీపీఐ ఇతర వామపక్ష పార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ ఆగస్టు నెల 5వ తేదీన వినుకొండ నియోజకవర్గం పట్టణం లోని అన్ని కరెంటు సబ్ స్టేషన్ ల వద్ద ప్రజలను ఇబ్బంది పెట్టే కరెంటు చార్జీల పెంపును నిరసిస్తూ అదాని స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను గృహాలకు బిగించవద్దని కరెంటు సబ్ స్టేషన్ ల వద్ద జరిగే నిరసన ధర్నాలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రజలను ఆయన కోరారు.

అమ్మో దోమ..!

చాలా బజారులలో సైతం నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. అంటే దోమల బెడద ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పారిశుధ్యం లోపించడంతో దోమలు ఇంతగా వృద్ధి చెందుతున్నాయి. ప్రధానంగా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇళ్ల మధ్యలో మురుగు చేసి వీధులు కంపుకొడుతున్నాయి. ఇళ్లల్లో సైతం దోమల నివారణకు కావాల్సిన చర్యలు తీసుకోకుండా, ఆదమరిచి నిద్రపోతే దోమకాటుకు గురై మంచాలు పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఈ మండలంలోని ప్రజానీకం దోమలకాటుతో టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడి మృత్యువాత పడిన సంఘటనలను ఉన్నాయి. గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో దోమలు బెడద ప్రజలను పట్టిపీడిస్తుంది. దోమల మందును పిచికారి చేసి అలానే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ఇళ్ల మధ్య మురుగునీరు నిల్వ లేకుండా సర్పంచులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పార్టీ సభ్యులు రావేటి ఈశ్వరమ్మ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని సీపీఐ 6వ డివిజన్ సభ్యులు రావేటి ఈశ్వరమ్మ (75) మృతి చెందారు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె నివాసంలో బుధవారం తుదిశ్వాస విడిశారు. గత 30సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విశేషమైన సేవలందించారు. ఆమె మరణవార్త తెలియగానే నగర కార్యవర్గ సభ్యులు లక్ష్మీ, 6 డివిజన్ కార్యదర్శి పడాల కనకరావు ఈశ్వరమ్మ పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ అధ్యక్షుడు పడాల గంగాధర్, కేశవ, పడాల వాసు, డివిజన్ నాయకులు పెద్దలక్ష్మీ, రాజారావు, పాపినాయుడు, వైసీపీ నాయకులు ఇజ్జాడ తేజ తదితర నాయకులు నివాళులు అర్పించారు.

ఉధృతంగా కృష్ణమ్మ

ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని, బ్యారేజీ ఎగువ, దిగువ వైపుల ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారులను చేపల వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించామన్నారు. విజయవాడలో దాదాపు 43 లోతట్టు ప్రాంతాలను గుర్తించామని.. వీటిని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలో పునరావాస కేంద్రాలతో మ్యాప్ చేసినట్లు తెలిపారు. ఒకవేళ ముంపు ముప్పు ఉన్నట్లయితే ఈ కేంద్రాలను తరలిస్తామని వివరించారు. డ్రెయినేజీ వ్యవస్థలు సరైన విధంగా ఉండేలా నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బుడమేరు, పులివాగు, కోతుల వాగు తదితర ప్రాంతాల విషయంలోనూ అప్రమత్తంగా ఉన్నామన్నారు. వరదలపై జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని, ఎవరైనా సమస్యలను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, ఈఈ ఆర్.రవికిరణ్, డీఈ ఎన్.అజయ్‌బాబు, బ్యారేజ్ జేఈ సత్య రాజేష్ తదితరులు ఉన్నారు.

వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వరద ముంపు ప్రాంతాలైన స్థానిక రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ రోడ్డు, కృష్ణలంక రివర్ ఫ్రంట్ పార్క్ ప్రాంతాల్లో కలెక్టర్ బుధవారం పర్యటించారు. నగర పరిధిలోగల 42 స్టాగ్నేషన్ పాయింట్లలో 24 ఎయిర్ టెక్, 10 గల్పర్, 1 సూపర్ సక్కర్, 69 ఆయిల్ ఇంజన్ మిషనరీస్‌తో వర్షపు నీటి నిలవలు రోడ్డుపైన ఉండకుండా, 21 జెసిబిలు, 9 లాంగ్ అర్మ్ ప్రోక్లైమర్స్‌తో నగరంలోని కాలువల్లోని నీటి ప్రవాహానికి అంతరాయం కలిగించే వ్యర్థాలను తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ కే.చైతన్య, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, సీసీపీ సంజయ్ రత్నకుమార్, సీఎంఓహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం పాల్గొన్నారు.

సీబీసీఎన్సీ ఆస్తులకు రక్షణ కల్పించండి

ఎమ్మెల్యే వర్లకు సీబీసీఎన్సీ ఫీల్డ్ కౌన్సిల్ వినతి...

విశాలాంధ్ర-విజయవాడ (పామర్రు): జిల్లాలోని భట్లపెనుమర్రు గ్రామంలో సీబీసీఎన్సీ స్కూలుకు సంబంధించిన ఆస్తులను కొంతమంది అసాంఘిక శక్తులు ఏకమై కబ్జా చేయాలని చూస్తున్నారని, వారి నుండి ఆస్తులను సంరక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను సీబీసీఎన్సీ ఉయ్యూరు ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు కోరారు. భట్లపెనుమర్రు సీబీసీఎన్సీ చర్చి రెవ ఆర్ఎస్ పాల్ నేతృత్వంలో ఉయ్యూరు ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యేను తమ కార్యాలయంలో బుధవారం కలిశారు. ఇటీవల ఎస్సీ సంక్షేమ బోర్డు చైర్మన్ గా నియమితులైన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాను కౌన్సిల్ బృందం శాలువాతో సత్కరించి, పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెవ ఆర్ఎస్ పాల్ ఎమ్మెల్యేకి భట్లపెనుమర్రు గ్రామంలోని సీబీసీఎన్సీ ఆస్తులను సర్పంచ్ భర్త తన మిత్రబృందం కలిసి స్కూల్‌కు సంబంధించిన ఆస్తులను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు. సీబీసీఎన్సీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ గా ఏర్పడిన కొంత మంది గ్రామంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తాను గుండె జబ్బుతో ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో వారిని వారించలేకపోయానని, తమ సంఘం ప్రతినిధిగా ఆలూరి విలియం కేరీ, ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు దీనిపై పోరాడుతున్నారని తెలిపారు. తమ సంస్థ ఆస్తులు సంఘ విద్రోహశక్తుల చేతిలో అన్యాక్రాంతం కాకుండా చూడాలని, 100ఏళ్ల పైబడి చరిత్ర ఉన్న ఆస్తులను పరిరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ యేసుదాసు, సెక్రటరీ రవి, పాస్టర్ డేవిడ్, పాస్టర్ రవికుమార్, పాస్టర్ సాల్మన్, పాస్టర్ మాసిలామణి, ఆలూరి విలియం కేరీ, ఆలూరి అనిల్ తదితరులతో పాటు ఫీల్డ్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- ఏ కొండూరు : భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అహర్నిశలు పనిచేస్తూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఎర్రజెండా నూరు వసంతాల జరుపుకుంటుందని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ తెలిపారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు ఆగస్టు 1, 2 తేదీల్లో జగ్గయ్యపేటలో జరుగుతాయని, మహాసభల విజయవంతం కోరుతూ ఏ కొండూరు మండలం ఖమ్మంపాడులో సీపీఐ శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ దేశంలో కొన్ని పార్టీలు అధికారమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఎర్రజెండా మాత్రం పేదల అభ్యున్నతి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతుందని నిస్వార్ధంగా సీపీఐ శ్రేణులు అన్ని వర్గాల ప్రజల కోసం శ్రమించి పనిచేస్తారని ఆయన తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం ఎర్రజెండా పని చేస్తుందని జగ్గయ్యపేటలో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభమై, 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ నాయకులు తేలూరి సంగీతరావు, ముచ్చింతల మహేష్. గడ్డం దాసు, తెల్లూరి నైనార్, వీరమల్ల సాంబయ్య, కోడూరి రాఘవులు, రవి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర-కంచికచర్ల : పట్టణంలో స్థానిక నెహ్రూ సెంటర్ నందు కంచికచర్ల ఎస్ఐ బి.రాజు ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీలు చేశారు. హెల్మెట్ లేకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను, వాహనాలకు సరైన పేపర్లో లేని వాటిని, పరిమితికి మించి ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. హెల్మెట్లు, సరైన పేపర్లు, పరిమితికి మించి వెళ్తున్న వాహనదారులను పట్టుకొని వారి వాహనాలను సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. సదరు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు వేగంగా వెళ్లకూడదని, అన్ని నిబంధనల ప్రకారం పేపర్ లు ఉంటే ప్రయాణించాలని కోరారు. భారీ ఎత్తున చలానాలను రాశారు. పోలీసుల తనిఖీలతో వాహనదారులు బెంబేలెత్తారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11 కెవి టౌన్ ఫీడర్ మెయింటెనెన్స్ మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తారని, గురువారం 08:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చింతలపేట, రాంనగర్, సొసైటీ పేట, పాత గన్నవరం, కొత్తపేట,ఇస్లాంపేట, శేష సాయి గార్డెన్, బీబీ గూడెం రోడ్డు, బిబి గూడెం, స్లేట్ స్కూల్ ఏరియా, గొల్లనపల్లి ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తారని, వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించాలని వారు కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సుచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, యలమర్తి లక్ష్మి నాగేశ్వరి, W/o.యలమర్తి యం.సి.మల్లేందర్ గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.03-07-2025న విక్రయ బయానా అగ్రిమెంట్ ద్వారా కిలారు మహాలక్ష్మి, W/o. వెంకట రత్నం గారి వద్ద నుండి కొనుగోలు నిమిత్తం నా క్లయింటును ఋణం కొరకు సంప్రదించారు. దిగువ షెడ్యూలు ఆస్తి కిలారు శశిరేఖ,W/o.లేటు వెంకట సుబ్బారావు గారు ది.29-11-2013 వ్రాసిన అన్ రిజిస్టరు వీలునామా ద్వారా కొంత మరియు దఖలు దస్తావేజు ద్వారా కొంత వెరసి ఆస్తి కిలారు మహాలక్ష్మి గారికి సంక్రమించినదని సదరు కిలారు శశిరేఖ గారి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లేదనితెలిపియున్నారు.కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, కిలారి శశిరేఖ గారి వారసత్వంపై గాని, అన్ రిజిష్టర్డ్ వీలునామాపైగాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు,తనఖాలు, కోర్టు జప్తులు ఇతర క్లెయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 7రోజుల లోపల నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాత పూర్వకమైన ఆధారాలతో వ్రాతపూర్వకంగా తెలియజేయ గలరు.గడువులోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎట్టి క్లెయిములు రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు సదరు యలమర్తి లక్ష్మి నాగేశ్వరి గారికి ఋణం మంజూరు చేయుదురు అని తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింటు హక్కులను గాని షెడ్యూలు ఆస్తిని గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు : 1వ అయిటం:యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ నగరపాలక సంస్థ ఏరియాలో చేరినంటు వంటిన్నీ, విజయవాడ, శ్రీరామచంద్రనగర్లో గల ఆస్తి గుణదల రీ. సర్వే.నెం.359/3రు దాఖలా ఫైలు నెం.ఆర్.సి.-సి2-11161/2008, ఆర్.సి.-సి2-11162/2008ర్లు దాఖలా ఆర్.ఎల్.పి. నెం.483/2011/VJAరు దాఖలా ప్లాటు నెం.1 మరియు 2ర్లు దాఖలా చ.గ.3488ల స్థిరాస్తికి **హద్దులు:తూర్పు:**వీరమాచనేని గోపాలరావు వగైరాల ఆస్తి, **దక్షిణం:**డి.యస్.కృష్ణయ్య వగైరాల ఆస్తి, **పడమర:**నల్లూరు పిచ్చయ్య గారి ఆస్తి, **ఉత్తరం:**కార్పోరేషన్ వారి రోడ్డు. యీ హద్దుల మధ్య చ.గ.3488లు లేక చ.మీ. 2916.31ర్ల లో అనిర్దిష్టపు జాయింటు హక్కు చ.గ.76.0లు లేక చ.మీ.63.54ర్ల స్థిరాస్తియున్నూ,

2వ అయిటం:డిటో నెంబర్లు దాఖలా పై 1వ అయిటం దాఖలా మొత్తం స్థలములో విజయవాడ నగర పాలక సంస్థవారి వలన బి.ఏ.నెం.2237/2011/జి6 మరియు 2238/2011/జి6, ది.8-11-2012రుగా అప్రూవల్ కాబడిన ప్లాను దాఖలా "అపేస్ కమ్యూనిటీ" అను నామధేయముతో వి. ఆర్.ఆర్. బ్లాకు మరియు వి.వి.యస్.బ్లాకులుగా నిర్మాణముచేయుచున్న అపార్టుమెంట్సులో వి.ఆర్.ఆర్. బ్లాకులో ఫోర్తుఫ్లోరు, ప్లాటు నెం.503రు గల ప్లాటు చ.అ.1460ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా చ.అ.320లున్నూ, కార్ పార్కింగ్ ఏరియా చ.అ.120లతో గల ప్లాటుకు **హద్దులు:తూర్పు:**ఓపెన్ టు స్కై,**దక్షిణం:** ఓపెన్ టు స్కై,పడమర:కామన్ కారిడార్,**ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, శ్రీ సాయి వెంకట్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. FF-2, ప్రతాప్ హాస్పిటల్ ప్రక్క రోడ్డు,, మహానాడు రోడ్డు, విజయవాడ. సెల్: 9441249798
విజయవాడ, తేది: 30-07-2025

అగ్రిగోల్డ్ భూములపై సమగ్ర నివేదిక ఇవ్వండి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ చాంబర్‌లో బుధవారం ఉదయం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అగ్రిగోల్డ్ భూముల సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఏలూరు ప్రత్యేక న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను వేలం వేసి తదుపరి చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా లోని గన్నవరం మండలంలోని అగ్రిగోల్డ్ ఆస్తుల వివరాలను గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం ను కోరగా ఆయన వివరిస్తూ గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో అగ్రిగోల్డ్ కు సంబంధించి 23.92 ఎకరాల భూమి, భవనాలు, కర్మాగారాలు, యంత్ర సామగ్రి ఉందని, ఆ ఆస్తులను డీఎస్పీతో కలిసి పరిశీలించామన్నారు. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ఆస్తులకు సంబంధించిన విలువ వివరాలను, అధికృత సంస్థ నుండి బహిరంగ మార్కెట్ విలువను సేకరించాల న్నారు. ఆ భూములను మ్యుటేషన్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరగా గుడివాడ ఆర్డీఓ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు ఆంధ్రాబ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో తనఖా పెట్టి 90 కోట్ల రుణాలు పొంది తిరిగి చెల్లించ నందున బ్యాంకులు ఆ ఆస్తును నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ గా ప్రకటిస్తూ ఏలూరు న్యాయస్థానంలో పిటీషన్ వేసారని, మ్యుటేషన్ చేయుటకు వీలు లేదని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్కు గీతాంజలీ శర్మకు వివరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రహ్మణ్యం, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం. వెంకటేశ్వర ప్రసాద్, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వి.వి. ప్రసాద్ సిఐడి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కుమార్, అగ్రిగోల్డ్ ప్రతినిధి ఎలవర్తి శరత్ బాబు, ముడా పరిపాలన అధికారి రామారావు, గన్నవరం తహసీల్దారు శివయ్య అధికారులు పాల్గొన్నారు.

షెడ్యూల్ తెగలకు ఆధార్ నమోదు ప్రత్యేక డ్రైవ్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని గీతాంజలీ శర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలోని షెడ్యూల్ తెగలకు చెందిన కుటుంబాలకు నూటికి నూరు శాతం ఆధార్ నమోదు కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలీ శర్మ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : సీఐ

విశాలాంధ్ర-చల్లపల్లి : సీనియర్ సిటిజన్లు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని చల్లపల్లి సీఐ కె.ఈశ్వర రావు సూచించారు. చల్లపల్లి శ్రీఆర్యవైశ్యసంఘ భవనంలో బుధవారం సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వృద్ధులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయనీ, సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయ న్నారు. రుణాలిస్తామంటూ అపరిచిత వ్యక్తుల నుంచీ వచ్చే ఫోన్ కాల్స్, మేసేజ్ కు స్పందిం చవద్దనీ, వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దనీ, బ్యాంకు ఖాతాల వివరాలు ఫోన్లలో ఎవరికీ చెప్పవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబరుకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, పిఎస్ ఐ కె.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల తనిఖీ

విశాలాంధ్ర-గుడివాడ : సాధారణ తనిఖీలలో భాగంగా బుధవారం వ్యవసాయ అధికారిణీ కవిత, సహాయ అధికారిణి అనంతలక్ష్మీలు పట్టణం, రూరల్ మండంలోని ఎరువుల షాపులను తనిఖీలు నిర్వహించారు. ఎరువుల డీలర్లు యూరియాకి ఎటువంటి లింక్‌లు పెట్టకుండా రైతులకు అందజేయాలన్నారు.

క్వారీల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల గ్రామ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా క్రషర్లు, క్వారీలతో పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలను తెలుసుకున్న నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జీ తంబళ్లపల్లి రమాదేవి. క్రషర్లు, క్వారీలతో 1400 ఎకరాల సాగు చేసే రైతులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నా రని పంట కూడా పండించుకోలేని స్థితిలో మా పొలాలు అలాగే అమ్ముకో లేని స్థితిలో ఉన్నామని ముందు చూస్తే నుయ్యి వెనక చూస్తే గొయ్యి అనే సామెతల రైతుల యొక్క బాధలు ఉన్నాయని నందిగామ నియోజకవర్గ జనసేన ఇంచార్జీ తంబళ్లపల్లి రమాదేవి తెలిపారు.

'స్వామిత్వ'తో ప్రతి ఇంటి కి హక్కు పత్రాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం 'స్వామిత్వ'తో ప్రతి ఇంటిని సర్వే చేయించి హక్కు పత్రాలు జారీ చేస్తుందని ఇన్చార్జి ఎంపిడిఓ జి.రామకృష్ణ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వమిత్వ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ ఇఓపిఆర్డి డి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గతంలో పల్లెల్లో స్థలాన్ని గ్రామకంఠాలని దీనితో ఇల్లు కట్టుకోవాలాన్నా యజమాని ఇబ్బందులు పడేవారని అలాకాకుండా ప్రస్తుతం స్వమిత్వ తో ఆ స్థలాలు సర్వే జరిపి సరిహద్దులు నిర్ణయించి వివాదరహితంగా పారదర్శకంగా హక్కు పత్రాలు జారీ చేస్తారని దీనివల్ల బ్యాంకు లో ఋణ సదుపాయం,స్థల మార్పిడికి ఆటంకాలు ఉండవని తెలిపారు. అగష్టు 1,2 తేదీల్లో గ్రామాల్లో స్వమిత్వ పై గ్రామ సభలు ఏర్పాటు చేసిన అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. సర్వేయర్లు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్స్ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-గన్నవరం : విద్యుత్ సంస్కరణల పేరుతో అదాని స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో బుధవారం ప్రజావేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల కరపత్రాలను పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు సిద్ధం అయ్యాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం విద్యుత్ ఛార్జీలు తగ్గించుకుందాం ప్రభుత్వాలపై కలిసి పోరుదాం రండి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి ఎం ఆంజనేయులు, తాతబ్బాయి, పి వెంకటస్వామి, డాక్టర్ కొండ పులపాక రమేష్, ఉయ్యూరు అంజయ్య, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, సోమిశెట్టి శ్రీను, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవ పోస్టర్‌ను అడ్మిన్ డీసీపీ కేజీవి సరిత ఆవిష్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బాలలు, మహిళల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం అనే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీసీపీ కేజీవి సరిత మాట్లాడుతూ అక్రమ రవాణా పై ప్రజలందరిలో అవగాహన, చైతన్యం మరింత పెంచాలని, అందరి సహకారంతోనే మానవ అక్రమ రవాణా నిర్మూలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కే.వాసవి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏహెచ్‌టీయూ టీం సభ్యులు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ విజయవాడ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు దేవాంగ యూత్ వితరణ

విశాలాంధ్ర-గూడూరు : మండలంలోని కప్పలదొడ్డి గ్రామంలో మేడక వినోద రావు పక్షవాతం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందించమని మన దేవాంగ యూత్ ని కోరారు. ఈ లోగా నే దురదృష్టవశాస్తు నిన్న రాత్రి అనారోగ్యంతో హాస్పిటల్ లోనే మృతి చెందారు. ఈ నేపథ్యంలో సేకరించిన రూ.10,558 మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు దేవాంగ యూత్ సభ్యులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ కుమార్ పింజల రవీంద్ర వుట్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దొడ్డ దేవరపాడు పంచాయతీ డీఎల్‌పీఓ తనిఖీ

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని దొడ్డదేవరపాడు గ్రామపంచాయతీని బుధవారం స్వచ్ఛ సర్వేక్ష గ్రామీణ్ (ఎస్ఎస్జి) సెంట్రల్ టీం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్, ఎంపీపీ స్కూల్, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, గ్రామపంచాయతీ ఆఫీస్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డియల్పివో. రాఘవన్, అదనపు మండల అభివృద్ధి అధికారి శేఖర్, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలల్లో తక్షణమే వీసీలను నియమించాలి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలోనికి మార్పులు తీసుకురావడం యూనివర్సిటీల్లో విసిలను నియమించకపోవడం తాత్కాలిక విసిలతో ఎంతవరకు యూనివర్సిటీల్ని నడుపుతారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు రామోహన్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక అంజనేయపేటలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా సమావేశాలను నిర్వహించారు. తొలుత ఎస్ఎఫ్ఐ జెండాని జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ అయి రిజల్ట్స్ వచ్చి మూడు నెలలు అయిన డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించలేదన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి హారిక, ఉపాధ్యక్షులు నలీం, జిల్లా అధ్యక్షుడు సమరం, గుడివాడ మండల అధ్యక్షులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

పడతడిక పంట కాలువలో పూడికతీత పనులు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పడతడిక పంట కాలువలో పూడికతీత పనులు ప్రారంభించారు. బుధవారం మండల డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. చిన్న చందాల, పెద్ద చందాల దోమనగొంది, పడతడిక, నిడమర్రు తదితర గ్రామాలకు ఇది ప్రధాన పంట కాలువని ఆయన తెలిపారు. ఈ కాలువలో పూర్తిస్థాయిలో పూడికతీత పనులు చేయనున్నట్లు తెలిపారు. గరిశపూడి నుండి పడతడిక వరకు కాలువను పూర్తిస్థాయి లో బాగుచేయనున్నట్లు తెలిపారు. బస్వాని బంగారాజు, వేముల. హరిబాబు, తమ్ము వీర్రాజు,జల్లా దానయ్య, వాటాల నాగార్జున, వాతాడి శ్రీను, బొమ్మిడి బాలకృష్ణ, కట్ట రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కృష్ణా పరివాహక ప్రజలు అప్రమత్తం : తహసీల్దార్ బి.విజయ ప్రసాద్



విశాలాంధ్ర - ఘంటసాల : కృష్ణానదికి ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో ఆ నీటిని దిగువకు విడుదల చేయనున్న నేపథ్యంలో ఘంటసాల మండలం కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బి. విజయ ప్రసాద్ తెలిపారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం వద్ద కృష్ణానదిలో వరద ఉధృతిని తహసీల్దార్ విజయ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ కృష్ణానదికి ఎగువ ప్రాంతంలో భారీగా వరద నీరు చేరడంతో విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద బుధవారం సాయంత్రం సుమారు 3 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారన్నారు. ఘంటసాల మండలం కృష్ణానది పరివాహక ప్రాంతాలైన శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామ ప్రజలు నది వైపు వెళ్లడం కాని, పశువులను, మేకలను మేపుట గాని, మేతకు వెళ్లడం కాని, వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు, మత్స్య కారులు చేపల వేటకు కృష్ణానదిలోకి వెళ్లొద్దని ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని తహసీల్దార్ విజయ ప్రసాద్ కోరారు. ఆర్ఐ కె.శ్రీనివాస్, వీఆర్వో దగాని గోపి. సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ : ఎమ్మెల్యే వెనిగండ్ల



విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవలని విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసరావు, టౌన్ ఎలక్ట్రికల్ ఏడి బాపిరాజు, గుడ్లవల్లే ఏడి కిరణ్, ఏఈలు ఉష, బ్రహ్మానందరావు, కుమార్, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల ఘనాపాటి ఉప్పలపాటి

మాజీ ఎమ్మెల్యే రామచంద్రరాజు వర్ధంతి సభలో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): నీతి, నిజాయితీలకు నిలువుటద్దం... కమ్యూనిస్టుల ఘనాపాటి ఉప్పలపాటి రామచంద్రరాజు అని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొనియాడారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఉప్పలపాటి ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. సీపీఐ మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రామచంద్రరాజు 22వ వర్ధంతి కార్యక్రమాన్ని వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉప్పలపాటి చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ మున్సిపాలిటీగా ఉన్న కాలంలో మూడుసార్లు కౌన్సిలర్‌గా, 1985 నుంచి 1989 వరకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉప్పలపాటి పని చేశారని చెప్పారు. నీతిగా, నిజాయితీగా ప్రజలకు సేవలు అందించారని గుర్తుచేశారు. ముఖ్యంగా అనేక మంది యువతీ యువకులను కమ్యూనిస్టు పార్టీలోకి తీసుకువచ్చి వారు ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రోత్సహించారని గుర్తుచేశారు. విజయవాడ నగరంలో ముఠాకార్మికుల హక్కుల సాధన కోసం ఉప్పలపాటి రామచంద్రరాజు పోరాటం నేటికీ చిరస్మరణీయమని కొనియాడారు. కమ్యూనిస్టు శ్రేణులు అందరూ ఉప్పలపాటి పోరాట స్ఫూర్తిని, క్రమశిక్షణను అందిపుచ్చుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నగరంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు, ఎర్రజెండాను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర పార్టీ కార్యాదర్శివర్గ సభ్యులు కొట్టు రమణారావు వందన సమర్పణ చేశారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, పంచదార్ల దుర్గంబ, సంగుల పేరయ్య, నగర నాయకులు డి.వి.రమణబాబు, తూనం వీరయ్య, సింగరాజు సాంబశివరావు, బుద్దే రాజా, ఎస్.కె.నజీర్, కె.ఆర్.అంజనేయులు, ముఠాకార్మిక సంఘ నాయకులు చొప్ప శ్రీనివాసమూర్తి, నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీపీ నాగేశ్వరరావు, పార్టీ నగర నాయకులు మూలి శ్రీమన్నారాయణ, రాచర్ల శ్రీనివాస్, కంచర్ల నాగేశ్వరరావు, ఆర్. మైఖేల్, కరోతి వెంకటేశ్వరరావు, బెవర శ్రీనివాస్, బోరా రామకృష్ణ, మేక దుర్గారావు, సయ్యద్ అప్సర్, మహిళా సమాఖ్య నాయకులు నక్క రాజ్యలక్ష్మి, ఆర్. అనసూయ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడ వన్‌టౌన్ లెనిన్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలను ఆగస్టు 1, 2 తేదీల్లో జగ్గయ్యపేటలో నిర్వహించనున్నట్లు చెప్పారు. 1వ తేదీ భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. రెండో తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో జిల్లాలోని అన్ని ప్రధాన సమ్యలపై, ప్రజల సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అదేవిధంగా రానున్న మూడేళ్ల కాలానికి పార్టీ దిశ, దశను ఈ మహాసభల్లో నిర్దేశించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని, ఆపరేషన్ బుడమేరు చేపట్టాలని పోరాటాకు కార్యాచరణ రూపొందిస్తామని వివరించారు. బుడమేరు ఉగ్రరూపం దాల్చడం వల్ల మైలవరం నుంచి విజయవాడ వరకు పంట పొలాలు, ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకుపోతున్నాయన్నారు. గత ఏడాది కొండపల్లి నుంచి విజయవాడ వరకు ఇళ్లు, పొలాలు మునిగిపోయాయని గుర్తుచేశారు. విజయవాడలోని 32 డివిజన్లు వారం నుంచి పది రోజులపాటు నీటిలోనే నానిపోయాయని, జనవజీవనం స్తంభించిపోయిందని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆపరేషన్ బుడమేరును విజయవంతంగా చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఇంకా అనేక ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్న ఈ మహాసభలకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణరావు, సంగుల పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ మండలానికి 134 భాగస్వామి పింఛన్లు

విశాలాంధ్ర, కూచిపూడి : మూడు నెలల కిందట మంజూరైన జీవిత భాగస్వామి పెన్షన్లు బాలారిష్టాలు దాటుకొని ఎట్టకేలకు ఆగస్టు1న పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 2019 నుంచి 2023 సెప్టెంబర్ వరకు చనిపోయిన మధ్యలో చనిపోయిన వారి భార్యలకు ఇచ్చేందుకు జారీచేసిన ఉత్తర్వులతో మొవ్వ మండలంలో 134 మందికి జీవిత భాగస్వామి (స్పౌజ్) పెన్షన్లు విడుదలైనట్లు బుధవారం అర్హుల లిస్టులను ఆయాసచివాలయాలకు పంపారు. సచివాలయాల వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల తో పాటు పంపిణీ చేసే సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెలియపరిచారు.దీని ప్రకారం అవురుపూడిలో 5, అయ్యంకిలో 9, భట్లపెనుమర్రులో 10, చినముత్తేవిలో 7 కాజ-1 లో 11, కాజ-2లో8, కోసూరులో 17, కూచిపూడిలో9, మంత్రిపాలెంలో7, మొవ్వ-1లో7 మొవ్వ-2లో8, నిడుమోలులో 4, పెదముత్తేవిలో3, పెదపూడి లో 13, పెడసనగల్లులో 6, వేములమడ సచివాలయంలో 9 మందికి ఈ పెన్షన్లు మంజూరు అయినాయి.

చిట్టినగర్ సొరంగంలో లైట్లను పెంచండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : చిట్టినగర్ స్వరంగంలో లైట్లను పెంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా వస్త్రలత, పంజా సెంటర్, గాంధీహిల్ ఏరియా, చిట్టినగర్, కలరా హాస్పిటల్, సితార సెంటర్, విద్యధరపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, రామరాజ్యనగర్, నాలుగు స్తంభాల సెంటర్, అంబేద్కర్ రోడ్డు ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టినగర్ స్వరంగంలో పెయింటింగ్ పనులు పూర్తిచేసి తక్షణం మరికొన్ని లైట్లు అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సీఎంవోహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీస్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోమ్యూటేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోండి : కమిషనర్

ఆస్తి పన్ను పేరు మార్పునకు ఆటోమ్యూటేషన్ సేవలను వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నగర ప్రజలకు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆగస్టు 1 నుండి రాష్ట్రమంతటా ఈ సేవలు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ జరుగుతున్న సమయంలోనే ఆస్తి పన్నులోని పేరు మార్పు జరుగుతుందని తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి యజమానిపై పన్ను పేరు మార్పుకు జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ఈజ్ ఆఫ్ గవర్నెన్స్‌లో భాగంగా మ్యూటేషన్ ప్రక్రియను సులభతరం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముందస్తు జాగ్రత్తతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ముందస్తు జాగ్రత్త చర్యలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదాలను నివారణకు బుధవారం స్థానిక సూర్యారావుపేటలోని నాసా హాస్పిటల్, విద్యాధరపురంలోని రాయల్ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీచేసి వాటిలో అగ్నిప్రమాద నివారణ చర్యలను పరిశీలించారు.

పారదర్శకమైన సేవలతో ప్రతిష్టతను పెంచుదాం

రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డా.సుందర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వాహన యాజమానులు, చోదకులకు పారదర్శకమైన సేవలందించి రవాణాశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడిరపచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పదోన్నతలపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డా.వడ్డే సుందర్ తెలిపారు. ఆర్‌జెటిసిగా పదవీ భాధ్యతలు చేపట్టిన డా.వడ్డే సుందర్ బుధవారం తొలిసారి విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణాశాఖ ద్వారా వాహన యాజమానులు, డ్రైవర్లకు ప్రభుత్వ పరంగా అందించే సేవల్లో పారదర్శకత పాటించడం ద్వారా శాఖ ప్రతిష్టను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యాలయ సందర్శనకు విచ్చేసిన ఆర్‌జెటిసికి ఆర్‌టివోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, కార్యదర్శి కెవివి.నాగమురళి, కార్యాలయ పరిపాలనాధికారులు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర-నందిగామ:- పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ సెంటర్ బాబుజగజీవన్‌రామ్ బిల్డింగ్ వరకు రూ.15 లక్షలతో మొత్తం డ్రైనేజ్ లో సిల్ట్ తొలగించే కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారితో కలిసి ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షలతో పూడికతీత పనులను ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారని, ఇటీవల ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి రూ.3.60 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

రాజేంద్రకుమార్‌కు నివాళి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని కూచిపూడి రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయం సలహా మండలి సభ్యులు అన్నేరాజేంద్రకుమార్ ఆకస్మికమృతిసంజీవిని వైద్యాలయానికి తీరనిలోటని పలువురు పేర్కొన్నారు. రాజేంద్రకుమార్ బుధవారం చనిపోయిన సమాచారం కలచివేసిందని, కూచిపూడిలో ఈ వైద్యాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన రాజేంద్ర కుమార్ అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాలయం ఏఓ జొన్నలగడ్డ హనుమకుమార్, సలహా మండలి కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సలహా మండలి సభ్యులు పామర్తి శివకుమార్, పాగోలు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, వైద్యులు సిబ్బంది నివాళులర్పించారు. అలాగే సిలికాన్ ఆంధ్ర సంజీవని వైద్యాలయం వ్యవస్థాపకుడు డాక్టర్. కూచిభొట్ల ఆనంద్ తన సంతాపాన్ని వ్యక్తపరిచారు.

రోడ్డకు మరమ్మతులు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ గరువుకాలవవద్దనుంచి కోర్టు వరకు ఆర్అండ్‌బి రోడ్డుపై ఉన్న గోతులను పూడ్చారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఆదేశాలతో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, కార్యదర్శి కేవీసోమేశ్వరరావుల ఆధ్వర్యంలో గోతులను పూడ్చారు. పంచాయతీరాజ్ ఏఈ బి రామారావు (ఇన్చార్జ్) అంచనాల రూపొందించి పర్యవేక్షించారు.

టీటీడీ అన్నదాన కార్యక్రమానికి కూరగాయల వితరణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదాన పథకం కోసం విస్సన్నపేట వాసులు కూరగాయలను వితరణగా పంపారు. స్థానిక కాకతీయ కమ్మసేవాసమితి ఆధ్వర్యంలో తమ సంస్థ సభ్యుల నుంచి కూరగాయల సేకరణ చేపట్టారు. పది టన్నులకు పైగా కూరగాయలు సమకూరాయని సేవాసమితి జిల్లా సభ్యుడు కర్నాటి శ్రీనివాస చక్రవర్తి తెలిపారు.

శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కారంపూడి మండల శాఖ

విశాలాంధ్ర-కారంపూడి : సీపీఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన మేకపోతు శ్రీనివాస్ రెడ్డికి కారం పూడి మండల సీపీఐ శాఖ బుధవారంశుభాకాంక్షలు తెలిపింది. నియోజకవర్గం 16వ మహాసభలు జరిగిన సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికైన మేకపోతు శ్రీనివాసరెడ్డికి కారంపూడి మండల కమిటీ తరపున విప్లవ అభివందనాలు తెలియచేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, సీనియర్ సీపీఐ నాయకులు కూరాకుల వెంకట శివయ్య, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, సహాయ కార్యదర్శి జింకల వెంకట కోటేశ్వరరావు, షేక్ సుభాని, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు ఉన్నారు.

శివాలయం హుండీ ఆదాయం రూ.64,92,250

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయంలో ఉన్న కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపంలో లెక్కించుట జరిగిందని ఆలయ ఉపకమిషనర్, కార్యనిర్వహణాధి కారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా సహాయ కమిషనర్, జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి సైదమ్మ బాయి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. దేవస్థానంకు గడిచిన 120 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.64,92,250లు, అన్నప్రసాదం హుండీ ఆదాయం రూ.3,13,782లు, బంగారం-63.5 గ్రాములు, వెండి-795 గ్రాములు, విదేశీ కరెన్సీ 623 అమెరికన్ డాలర్లు ఆదా యం వచ్చిందని దేవస్థాన ఉపకమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థాన ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, కెనరా బ్యాంక్ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

జీఓ 107, 108 రద్దు ఎప్పుడు...!

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: వైద్య విద్యార్థులకు లబ్ధి జరిగేలా వైద్య సీట్లు కేటాయింపుకు ఇచ్చిన జీఓ107, 108లను రద్దు చేస్తానన్న హామీ ఏమైందని మంత్రి నారా లోకేష్‌కు వైసీపీ నేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ గుర్తుచేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రి లోకేష్‌కు జీఓల రద్దు హామీపై ప్రకటనలో ప్రస్తావించారు. గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి 5 కాలేజీలను ప్రారంభించిందని పార్టీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి తెలిపారు. వైద్య సీట్లకు సంబంధించిన ఫీజులను మెడికల్ కాలేజీ డెవలప్‌మెంట్ కోసం నేరుగా హెల్త్అండ్‌ఫ్యామిలీ ఖాతాకి జమ అయ్యేలా నాటి ప్రభుత్వం జీఓ జారీ చేసింది. వైద్య విద్యార్థుల వినతితో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆ జీఓను రద్దు చేస్తామన్న లోకేష్‌కు 400 రోజులైన్నప్పటికీ గుర్తులేకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ జరుగుతుందని ఇప్పటికైనా జీఓ రద్దు చేసి ఇచ్చిన హామీ నిలబెట్టు కుంటారా లేక అవి సమర్థనీయమైనవని ఒప్పుకుని మంత్రి లోకేష్ బేషరతుగా జగన్ మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

- సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి, సహాయ కార్యదర్శి

విశాలాంధ్ర-పెదకాకాని : గుంటూరు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత అభివృద్ధి చేస్తామని సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు అన్నారు. సీపీఐ పెదకాకాని నాయకుల ఆధ్వర్యంలో సీపీఐ గుంటూరు నగర 25వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, కార్యవర్గ సభ్యులు మరియదాసు, చైతన్యలను పెదకాకాని పార్టీ కార్యాలయానికి ఆహ్వానించిన సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, నాయకులు రెంటాల కుమారి, దర్శి లింగారావు, బొట్టు శ్రీనివాసరావు, అగస్టీన్‌లు బుధవారం శాలువాలు, పులమాలలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర పార్టీ సభ్యులు మాపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు మాకు అప్పగించటం జరిగిందని, మాపై పెట్టిన బాధ్యతను సవాలుగా స్వీకరించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామన్నారు. గుంటూరు నగరంలో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. అలానే రాష్ట్ర ప్రభుత్వం అదాని స్మార్ట్ మీటర్లను స్వాగతించడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఈ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వచ్చే నెల 5న ప్రజాసంఘాలు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద చేయ తలపెట్టిన ధర్నాలలో ప్రజలు, కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్ విజయలక్ష్మి, దేవికలు పాల్గొన్నారు.

కొసనం నాగ శ్యామలరావుకు విద్య వాచస్పతి అవార్డు

విశాలాంధ్ర-మంగళగిరి : ధ్యాన యోగ సాధన సామాజిక సేవ రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశేష కృషిచేసిన డాక్టర్ కొసనం కోట నాగశ్యామలరావుకు విద్య వాచస్పతి అవార్డు ఈ నెల 27వ తేదీన ఢిల్లీలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపా ధ్యాయ హిందీ విద్యాపీఠ్ యూని వర్సిటీ(మధుర ఉత్తరప్రదేశ్) న్యూఢి ల్లీలో జరిగిన విద్య వాచస్పతి అవా ర్డును అందుకున్నట్లుగా కొసనం కోట నాగశ్యామలరావు తెలిపారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆయన కార్యాలయంలో నాగ శ్యామలరావు మాట్లాడుతూ ఈ అవార్డును రాణి లక్ష్మీ బాయి కేంద్ర వ్యవసాయ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అరవింద్ కుమార్ నాగ శ్యామల రావును శాలువాతో సత్కరించినట్లు, గోల్డ్ మెడల్‌ను, ప్రశంసా పత్రమును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత యోగ, ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు శ్యామల రావు తెలిపారు. నాగ శ్యామలరావు మంగళగిరిలో సీకే జూనియర్ కళాశాలలో 34 సంవత్సరాల పాటు లెక్చరర్‌గా పనిచేశారు. 2019 జులైలో ఉద్యోగ విరమణ చేసిన తరువాత జీవితాన్ని సామాజిక సేవలకి అంకితం చేశారు. దీనితో 2025 మే మూడవ తేదీన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూని వర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసిందని ఆయన తెలిపారు.

రైతు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-దుగ్గిరాల: అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో లక్ష మంది రైతులు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. చిలువూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని బుధ వారం కలెక్టర్ సందర్శించారు. సేవా కేంద్రంలో ఉన్న కిసాన్ డ్రోన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రైతులు చేస్తున్న ఇకేవైసీని పరిశీలిం చారు. అనంతరం రైతులతో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో రైతులు పేర్లు ఉన్నప్పటికీ జిల్లాలో 4300 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. కేంద్రాల్లో నెలాఖర లోపు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఫసల్ బీమా యోజన పథకం ద్వారా కవులు రైతు కార్డులు ఉన్నవారు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. వరి సాగు చేస్తున్న రైతులు పంటను ఇన్సూరెన్స్ చేసుకొని ప్రీమియం చెల్లించుకోవ డానికి ఆగస్టు 15 వరకు అవకాశం ఉందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఏ.నాగేశ్వరరావు, పిడి కేవీప్రసాద్, సిపిఓ శేషశ్రీ, తహసిల్దార్ సునీత, వ్యవసాయ అధికారి విజయబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యం, వేణుగోపాల స్వామి, వ్యవసాయశాఖ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్‌లో బుధవారం గుడ్ షెఫర్డ్ కన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ సయ్యద్ జియా ఉద్దీన్ పాల్గొని మానవ అక్రమ రవాణా ప్రధాన నేరంగా గుర్తించబడినదని, ఒక్క సంవత్సరంలో 2226 కేసులు నమోదవగా, రాష్ట్రంలో 1514 మంది పిల్లలు బాధితులయ్యారని తెలిపారు. కట్టా కాళీదాసు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచంలో రెండవ అతిపెద్ద నేరంగా ఉండి, దీనికి గురయ్యే పిల్లలను సెక్స్ వర్క్, శ్రమ దోపిడీ, అవయవాల విక్రయానికి ఉపయోగిస్తున్నారని హెచ్చరించారు. సిస్టర్ విద్యా మాట్లాడుతూ ఈ నేరం సమాజంలో చాపకింద నీరులా వ్యాపిస్తోందని, దీన్ని అరికట్టేందుకు సమష్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు ఎన్.నాగమణి, ఎ.పోతురాజు, బి.విజయలక్ష్మి, జె.ఇశ్రాయేల్, వి.సుకన్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పాలకవర్గం పనిచేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యకలాపాలను, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా నూతన పాలకవర్గం పనిచేయాలని మాజీ డీఎల్‌డీఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు అన్నారు. గుర్రపునాయుడుపాలెం, నూజెండ్ల సొసైటీ చైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించిన ముంద్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డిలను పాత, కొత్తపాలెం గ్రామస్తులు బుధవారం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. అభినందించిన వారిలో కంభంపాడు మాజీ సర్పంచ్ గంగినేని చంద్రశేఖర్, పాత కొత్తపాలెం గ్రామస్తులు మాగులూరి సురేష్, పూర్ణ, బొప్పూడి శ్రీను, రామాంజనేయులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 7న గోవా ఓబీసీ జాతీయ మహాసభలు

విశాలాంధ్ర-మంగళగిరి : గోవాలో ఆగస్టు 7న జరగనున్న ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఓబీసీ సమాజానికి పిలుపునిచ్చారు. మంగళగిరిలో బీసీ నాయకులతో కలిసి 'బీసీ జెండా పట్టు-గోవా బాట పట్టు' నినాదంతో గోడ ప్రతులను ఆవిష్కరించారు. మహాసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్, సబ్ కోటా, కులగణన చట్టబద్ధత, క్రిమిలేయర్ తొలగింపు, మండల్ కమీషన్ అమలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. నాయకులు కుమ్మర క్రాంతి కుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కొల్లూరి హనుమంతరావు, పారేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'

విశాలాంధ్ర-తుళ్లూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం ఉద్దండరాయుని పాలెం లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, తాటికొండ నియోజకవర్గఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగులేరుపై చెక్ డ్యాంలు నిర్మించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: జీవనది నాగులేరుపై చెక్ డ్యాంలు నిర్మించాలని కౌన్సిలర్ షేక్ షరీఫ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఒకటో సచివాలయంలో నిర్వహించిన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత వహిం చారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిలో భాగంగానే షరీఫ్ మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, నడికూడి రైల్వేస్టేషన్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డువిస్తరణ పనుల్లో భాగంగా రెండు వైపులా కూడా మురుగు కాల్వలు నిర్మించాలని కోరారు. కమిషనర్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొలాల్లో దారి సమస్య పరిష్కారం కోసం

విశాలాంధ్ర-దాచేపల్లి : దాచేపల్లి తహశీల్దార్ గోగసాని శ్రీనివాస యాదవ్ బుధవారం పెదగార్లపాడు గ్రామాన్ని సందర్శించారు. స్థానిక రైతులు అక్కడి పొలాల్లో దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవల రెవెన్యూ కార్యాలయంలో అర్జీ ఇచ్చారు. దాంతో ఆయన ఆ పొలాలకు వెళ్ళి ఆ సమస్య పరిష్కారం కోసం రైతులతో మాట్లాడారు. బాట అవసరమైన ప్రాంతాన్ని పరిశీలించారు. రికార్డు దాఖలా ప్రకారం సమస్యను పరిష్కరిస్తామని రైతులకు ఆయన భరోసా ఇచ్చారు.

జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

- చికిత్స కంటే జాగ్రత్తలతోనే మేలు
- హెల్త్ కార్డుల పంపిణీలో డాక్టర్ రాఘవ శర్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి ఒక్క జర్నలిస్టు తన ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాఘవ శర్మ అన్నారు. గుండె నొప్పి వచ్చిన తరువాత కంటే రాకముందు ఆహారపు అలవాట్లలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని సూచించారు. లలిత హాస్పిటల్ వారి జర్నలిస్ట్ రాయితీ హెల్త్ కార్డు పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక కొత్తపేట మల్లయ్య లింగంభవన్‌లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీ యుడబ్ల్యుజె) నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ రాఘవ శర్మ మాట్లాడుతూ వాస్తవాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకొనివెళ్ళి రాత్రి, పగలు అనే తేడా లేకుండా కష్టపడుతూ తమ ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేద న్నారు. దీంతో అనారోగ్యం పాలౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనా రోగ్యం బారిన పడకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనారోగ్య చికిత్సకు అయ్యే ఖర్చులో రాయితీ ఇస్తూ లలిత హాస్పిటల్ జర్నలి స్టులకు అండగా నిలుస్తోందని అన్నారు.డాక్టర్ రాఘవశర్మని నగర కమిటీ అధ్యక్షులు కిరణ్, కార్యదర్శి ఫణి కుమార్, కమిటీ సభ్యులు శాలువాతో సత్కారం చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ఎన్ మీరా, జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, ఐజేయూ సభ్యులు గిరిధర్, గుంటూరు నగర ంలో జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పట్టణంలో పారిశుద్ధ్య పనులు పరిశీలన

విశాలాంధ్ర- తెనాలి : పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి పరిశీలించారు. బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వెనుక ప్రాంతంలో పర్యటించి అక్కడ అధ్వానంగా ఉన్న పారిశుద్ధ్య పరిస్థితిని చూసి సిబ్బందిని ప్రశ్నించారు. రోడ్లపై వ్యర్థాలు, కాలువలలో పూడికలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగా హన కలిపించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నసీర్‌కు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ చైర్మన్ గా నియమితులైన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మెహమ్మద్ నసీర్‌ని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ తదితర బీసీ నాయ కులు గుంటూ రు తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యా లయంలో కలిసి వారిని దుశ్శాలువతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలలో అనేక ఒత్తిడులను, పోరాటాలను ఎదుర్కొని స్వయం కృషితో ఎదిగిన యువ నాయకులు నసీర్ అని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జిగా వైసీపీ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచార న్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. మొహమ్మద్ నసీర్‌ని అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమించడం హర్షదాయక మని వారు రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. శాసనసభ్యులు మెహమ్మద్ నసీర్ మాట్లాడుతూ రాజకీయంగా నా ఎదుగుదలకు బిసిల తోడ్పాటు ఎంతో ఉందని.. నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న బిసిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాల చిన్న కొండలరావు, గొడుగు శంకర్, తమటం రామకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, ఇందిరా ప్రియదర్శిని కాలనీ 11వ లైను, డోరు నెం.19-15-317/131/ఎ కాపురస్తులు లేటు గోకవరపు వెంకట శ్రీనివాసరావు గారి భార్య **గోకవరపు రాధా దేవి (సెల్:95811 41263)** గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది- నా క్లయింటునకు భర్త గోకవరపు వెంకట శ్రీనివాసరావు గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని గ్రామ సర్వే నెం.459/1 నందు 284 చదరపు గజముల ఆస్తి కలదు. సదరాస్తి ఆయన పేరిటకు బోయపాటి రంగారావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం.7336/1985 రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన రీత్యా సంక్రమించబడినది. అనంతరం గోకవరపు వెంకట శ్రీనివానరావు గారు ది.27-01-2008న మరణించినారు.

కాగా, నా క్లయింటు పైన పేర్కొన్న విక్రయ దస్తావేజు నెం. 7336/1985 ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.19-07-2025న తన ఇంటి వద్ద నుండి నల్లచెరువు బొమ్మల సెంటర్‌కు ఫొటోస్టాట్ నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ 15 రోజులలోగా తెలియజేయుగలరు. అట్లుకాక సదరు దస్తావేజును దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు
పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: అరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296.

ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-గురజాల: జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్‌లో భాగ ంగా ప్రపంచ అక్రమ రవాణా వ్యతి రేక దినోత్సవం సందర్భంగా గుర జాల బాలికల పాఠశాలలో బాలిక లకు అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీని యర్ సివిల్‌జడ్జి మాట్లా డుతూ మైనర్ బాలికలే ఎక్కువ శాతం మానవ అక్రమరవాణా బాధి తులుగా ఉంటున్నారని తెలియ జేశారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని బాలికలకు సూచిం చారు. అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం ఇవ్వబడు తుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ కోటా శ్రీనివాస రావు, సెక్రటరీ కత్తి చలమరాజు, సీనియర్ న్యాయవాది కలివల ప్రభు దాసు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుజాత, ఏఎస్ఐ వెంకట రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరులో అనధికార ఫ్లెక్సీలు నిషేధం



విశాలాంధ్ర- పొన్నూ రు: పొన్నూరు పట్టణ ంలోని ప్రధాన రహ దారి డివైడర్ల మధ్య అనధికార ఫ్లెక్సీలు, వ్యాపార ప్రకటనలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని మున్సి పల్ కమిష నర్ ముప్పాళ్ళ రమేష్ బాబు హెచ్చరించారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణ రూపురేఖలు మారడం తో పాటు ప్రయాణి కుల దృష్టి మరల్చి ప్రమాదాలు జరిగే సూచనల నేపథ్య ంలో నేటి నుంచి నిషేధించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

CHANGE OF NAME & SURNAME

I, **CHOWDARY JUGATHARAM** (Old Name), S/o. **HANUMANA RAM**, Resident of Door No: 23-10-29, 2nd Floor, Venkata Sai Nilayam, Near Sarada Hotel, Broker Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **JUGTARAM CHOUDHARY** (New Name) S/o. **HANUMANA RAM**. Hereafter my name (including surname also) is known as **JUGTARAM CHOUDHARY** (New Name) S/o. **HANUMANA RAM**.

సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీలు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర- గుం టూరు వైద్యం : కరోనా వల్ల ఏర్ప డిన ఆర్థిక భారాన్ని పూడ్చుకునేం దుకే టికెట్ రాయితీ నిలిపివేశామని ప్రకటించిన కేంద్రం కరోనా పోయిన ఇన్నాళ్ళకయినా స్పందించ కపోవటం విచారకర మని, వెంటనే వృద్ధులకు రైల్వే రాయితీలు పునరుద్ధరించా లని సీనియర్ సిటిజన్స్ సంస్థ అధ్యక్షులు సిరసపల్లి కృష్ణా రావు అన్నారు. బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ సమావేశం జరిగింది. కృష్ణారావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా 2020లో కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసిన రైల్వే రాయి తీలను కరోనా తగ్గుముఖం పట్టి ఏళ్ళుగడుస్తున్నా ఆ రాయి తీలను పునరుద్ధరి ంచకపోగా శాశ్వతంగా రద్దు చేసేలా వ్యవహరించటం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి పి.భావన్నారాయణ మాట్లా డుతూ బ్రిటన్, కెనడా, జర్మనీ, జపాన్ దేశాలు వృద్ధుల ప్రయాణ అవసరాలను గుర్తించి ప్రత్యేక రాయితీలను కొనసాగిస్తున్నాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభు త్వం స్పందించి రాయితీ లను పునరుద్ధరి ంచాలని కోరారు. సంస్థ సభ్యులు వెంకటరత్నం, వెంకటే శ్వర్లు ప్రసంగించారు.

నోటీసు

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు మాచర్ల

O.S. NO : 326/2019

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజార్ బ్రాంచ్, మాచర్ల వారి తరఫున బ్రాంచ్ మేనేజర్ .... వాది
మరియు
మూడవత్ శ్రీను నాయక్ మరియు ఒకరు
.... ప్రతివాదులు

To,
మూడవత్ శ్రీను నాయక్ తండ్రి మంత్రు నాయక్, హిందూ, వయస్సు 38 సంవత్సరములు, ప్రైవేట్ ఎంప్లాయ్ R/o డోర్ నెంబర్ 109/3, వెల్దుర్తి, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా. D-1.

పై నెంబర్ దావాను వాది ప్లేయింట్ పరిహారార్థం, మీపై దావాను దాఖలు చేసి ఉన్నారు. పై నెంబర్ దావాను గురించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనడం లేదు. కనుక పై నెంబరు దావాలో మీకు గల అభ్యంతరములను, మీరు స్వయముగా గాని, లేక శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వగల న్యాయవాద్ ద్వారా గాని ది.13-08-2025న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు హాజరు కావలెయును. లేని ఎడల దావాను మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 13-08-2025.

గంధ్రకోట శ్రీనివాసరావు
వాది తరపు న్యాయవాది, మాచర్ల - 522426.
సెల్ నెం : 9440207625

CHANGE OF NAME

I, **SHAIK ZIYAYUL RAHAMAN** (Old Name), S/o. **SHAIK SADIQUL RAHAMAN**, Resident of Door No: 15-6-61/2, Redla Bazar, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **SHAIK ZIYAVUL RAHAMAN** (New Name) S/o. **SHAIK SADIQUL RAHAMAN.** Hereafter my name is known as **SHAIK ZIYAVUL RAHAMAN** (New Name) S/o. **SHAIK SADIQUL RAHAMAN.**

CHANGE OF NAME & SURNAME

I, **TARIGOPPULA SIRISHA CHAKRAVARTHY** (Old Name), W/o. **SREEKRISHNA DEVARAYALU TATTA**, Resident of Door No: 7-2-70, Flat No:203, Vijaya Lakshmi Paradise, 1st Line, LIC Colony, Stambalagaruvu, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name (including surname also) as **TATTA SIRISHA** (New Name) W/o. **SREEKRISHNA DEVARAYALU TATTA**. Hereafter my name (including surname also) is known as **TATTA SIRISHA** (New Name) W/o. **SREEKRISHNA DEVARAYALU TATTA**.

CHANGE OF NAME & SURNAME

I, **PINKY DEVI CHOWDARY** (Old Name), W/o. **JUGTARAM CHOUDHARY**, Resident of Door No: 23-10-29, 2nd Floor Venkata Sai Nilayam, Broker Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **PINKI DEVI** (New Name) W/o. **JUGTARAM CHOUDHARY.** Hereafter my name (including surname also) is known as **PINKI DEVI** (New Name) W/o. **JUGTARAM CHOUDHARY.**

CHANGE OF NAME & SURNAME

I, **HANUMAN RAM CHOWDARY** (Old Name), S/o. **PUNMA RAM**, Resident of Door No: 23-10-29, 2nd Floor Venkata Sai Nilayam, Broker Bazar, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **HANUMANA RAM** (New Name) S/o. **PUNMA RAM.** Hereafter my name (including surname also) is known as **HANUMANA RAM** (New Name) S/o. **PUNMA RAM.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గోపాలదాసు అంకమ్మ రావు గారి కుమారుడు శివ వెంకట నరసింహారావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది.20-03-1994న సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గణపవరం గ్రామం డి.నెం.419-1లో య.1-00శెంట్లు భూమిని దస్తావేజు నెం.516/1994 ద్వారా కొను గోలు చేసియున్నారు. నా క్లయింటు ఒరిజినల్ దస్తా వేజును ఫోటోస్టాటు నిమిత్తం శ్యామలానగర్ 9వ లైను నుండి నల్లపాడు ఇంటికి వెళ్ళు సమయంలో ఒరిజినల్ దస్తావేజు మార్గమధ్యలో పొయినది. సదరు దస్తావేజు దొరికినయెడల నాకు గాని, నా క్లయింట్లకు గాని అందజేసిన తగిన బహుమతిని ఇవ్వగలవారము. అట్లుగాక సదరు దస్తావేజును దుర్వినియోగం చేసినయెడల నా క్లయింటు తీసు కొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

భట్రాజు కృష్ణ కిషోర్, అడ్వకేట్,
201 ,గోకుల్ రెసిడెన్సీ, 4వలైను ఏ.టి.అగ్రహారం, గుంటూరు,సెల్.9848560714,9700068569

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, నరసరావు పేట టౌన్, రామిరెడ్డిపేట కాపురస్తులు యాదాల సుబ్బారెడ్డి గారి కుమారుడు నాగిరెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు ఆస్తి పట్టా నెం.1209, లింగంగుంట్ల అగ్రహారం డి.నెం.110లో చ.గ.478-93లు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.569/1981 ది.14-02-1981న నరసరావుపేట యస్. ఆర్.ఓ.లో రిజిస్టరు కాబడిన దస్తావేజును తీసుకొని ది.25-07-2025న నరసరావుపేట బస్ స్టాండు నుండి నరసరావుపేట టౌన్, ప్రకాశ్‌నగర్‌లోని రిక్షా సెంటర్‌లో వెళ్తున్నప్పుడు పొయినది. సదరు ఒరిజినల్ లింకు దస్తా వేజు నెం.569/1981 కొరకు ఎంతవెతికినా, విచా రించినను దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువఅడ్రసునందు అంద జేయవలసినదిగామనవి.

యర్రంరెడ్డి స్పందన్ రెడ్డి, అడ్వకేట్
గోరంట్ల, గుంటూరు. సెల్ : 98856 45393.

కూటమి ప్రభుత్వం రైతులను దోపిడి చేస్తోంది

విశాలాంధ్ర - వినుకొండ : వైసీపీ పార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పట్టణంలోని పార్టీ కార్యా లయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గా నికి చెందిన అన్ని అనుబంధ విభాగాల సభ్యులతో బొల్లా మాట్లా డుతూ ఈ కూటమి ప్రభుత్వం మద్దతు ధరల విష యంలో పూర్తిగా విఫలమైందని నేడు వ్యవసాయం అంటే రైతులు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. పంటలకు సరైన ధరలు లేక, రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారన్నారు. ఇటీవల వెల్ల టూరు గ్రామంలో జరిగిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు వేసారు అనే నెపంతో నిరుపేద కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేయడం హేయమైన చర్య" అని అన్నారు. ఈ అంశంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలి పారు. జగన్‌మోహన్‌రెడ్డి స్పందిస్తూ బాధితులకు ఆర్థిక సహాయం అందించబడిందని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం మనం మన పార్టీ తరుపున పోటీ చేసి ఘన విజయం సాధించబోతున్నామన్నారు.

జగన్‌ను కలిసిన కాసు, పిన్నెల్లి, యెనుముల

విశాలాంధ్ర-గురజాల : గురజాల మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్ రెడ్డి, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిను తాడేపల్లి నివాసంలోమర్యాద పూర్వకంగా కలిశారు. వైసీపీ కార్యదర్శిగా ఎన్నికైన యెనుముల మురళీధర్‌రెడ్డి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం, తిరిగి అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని యెనుముల హామీ ఇచ్చారు.

సింగపూర్‌లో సీఎం చంద్రబాబును కలిసిన ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు

విశాలాంధ్ర-పెదనంది పాడు : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో ఏపీకి చెందిన ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా ఉండేందుకు వారు సంసిద్ధతను వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం, తెలగాయపాలెం గ్రామానికి చెందిన ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నన్నపనేని బ్రహ్మం, ఆయన సతీమణి నన్నపనేని గౌరీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఘనంగా ఆహ్వానించారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, సాఫ్ట్‌వేర్ నిపుణులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, రాష్ట్ర యువత కోసం స్టార్ట్-అప్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. నన్నపనేని బ్రహ్మం ప్రస్తుతం సింగపూర్‌లో డేటాబేస్ ఆర్కిటెక్ట్‌గా సేవలు అందిస్తున్నారు. బ్రహ్మం పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా పేదవిద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారని కాళహస్తి సత్యనారాయణ పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఏ ద్వారా మహిళలు ఉచిత న్యాయ సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్‌యూ డీమ్డ్ యూనివర్సిటీలోఉమెన్ డెవలెప్‌మెంట్ సెల్, కేఎల్ న్యాయ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళలు న్యాయ సహాయం పొందే హక్కుపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కోనేరు లాస్యప్రియ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు వివిధ రంగాలలో అభివృద్ధి సాధించే క్రమంలో న్యాయ సహా యం పొందే హక్కు మూల స్తంభమని అన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలు గృహ హింస నుంచి పని ప్రదేశాలలో వివక్ష, చట్టపరమైన, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఉచిత న్యాయ సహాయం అనే హామీ సాధికారత, రక్షణకు శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఏ కింద గుర్తించబడిన ఉచిత న్యాయ సహాయం హక్కు ప్రతి పౌరుడు, వారి సామాజిక-ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా, న్యాయం పొందగలిగేలా రూపొందించబడిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక కళంకం వంటి బహుళ అడ్డంకులను తరచుగా ఎదుర్కొనే మహిళలకు, ఈ హక్కు జీవనాధారంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖర రావు, ఫ్యాకల్టీ కన్వీనర్ మెగా ఊజా తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి

- వామపక్షాలు, ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అధిక విద్యుత్ చార్జీల తగ్గింపు, ట్రూ అప్ చార్జీలను ఉపసంహరించాలంటూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుంటూరు నగరం గుజ్జనగుండ్లలో బుధవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సీపీఎం నగర కార్యదర్శి నళిని కాంత్ మాట్లాడుతూ ప్రజలపై భారం మోపే విధంగా ప్రభుత్వం విద్యుత్ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను ఇళ్లలో బిగించొద్దని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటన చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కేవలం ప్రకటనలకే పరిమితం గాక ఆచరణలో చేసి చూపించాలని వారు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకునే వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, కమిటీ సభ్యులు జంగాల చైతన్య, చల్లా మరియదాసు, విరిగినేని వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర సమితిసభ్యులు ఆకిటి రామచంద్రుడు, ధూపాటి వెంకటరమణ, జగన్నాథం, ఏఐఎస్ఎఫ్ నాయకులు బన్నీ, వెంకట్, అజయ్, అంజి నాయక్, సిఐటీయూ నాయకులు ముత్యాలరావు, శ్రీనివాసరావు, నికల్సన్,మీరావలి,కాసింవలి పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమం నిర్వహిస్తామని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి చెప్పారు. బుధ వారం తాడేపల్లి ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 5వ తేదీ అన్ని మండల కార్యాలయాల వద్ద స్మార్ట్ మీటర్లు వద్దని ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ఒకపక్క మంత్రి చెబుతున్న, అదానీ మనుషులు, ఎలక్ట్రికల్ అధికారులు దొంగ చాటుగా బిగిస్తున్నారని మండిపడ్డారు. ఇష్టం లేకుండా బిగిస్తే ప్రజలు మీటర్లు పగల గొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, జొన్నకూటి నవీన్ ప్రకాష్, వై.బర్నబాస్, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు. ఆగస్టు 10న మంగళగిరిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు మాల్యాద్రి తెలిపారు.

వైద్య విద్యార్థులకు ఉచితం టెస్ట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలో వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ డీఎస్ఎన్ శర్మ 5వ వర్ధంతి సభ బుధవారం మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివ రావు ఆధ్వర్యంలో మారుతి ఫౌండేషన్ కార్యాలయం లో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా మంగళగిరి సిటీ న్యూస్ చీఫ్ ఎడి టర్ కొలికపూడి రూపస్, రోటరీ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పాల్గొని డాక్టర్ డీఎస్ఎన్ శర్మ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో అనేక సేవలు అందిం చిన డాక్టర్ శర్మను గుర్తుపెట్టుకోవడం అభినం దనీయమన్నారు. డాక్టర్ డీఎస్ఎన్ శర్మ వర్ధంతి సందర్భంగా ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివ రావు ఐదుగురు వైద్య విద్యార్థులకు సుమారు రూ.50 వేలు విలువ గల టెస్ట్ బుక్స్ ఇవ్వడం అభినంద నీయమన్నారు. నేడు ఎంటీఎంసీ పరిధిలోని నిరుపేద వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్‌బుక్స్ అందజేసినట్లు తెలిపారు. మారుతి ఫౌండేషన్ వలంటరీస్ పాల్గొన్నారు.

నరసరావుపేట, కుంకలగుంట గ్రామాలలో కాటన్ సెర్చ్

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణంలోని చీకటి కాలనీ, నకరికల్లు మండల ంలోని కుంకలగుంట గ్రామాలలో పోలీస్ అధికారులు సిబ్బంది బుధవారం ఉదయం కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం సందర్భంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇళ్లు, పరిసర ప్రాంతాలలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో చీకటి కాలనీలో సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 2 కత్తులు, కుంకలగుంటలో సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 10 కత్తులు, 2 గొడ్డళ్లు, 1 గడ్డపార స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు కాటన్ సెర్చ్ నిర్వహించిన ప్రాంతాల్లో ప్రజలతో అవగాహన సమావేశాలు నిర్వహించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇళ్లను తనిఖీ చేయడం జరిగింది. గ్రామంలో నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికి వెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలోని చీకటి కాలనీలో జరిగిన తనిఖీలలో నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పసుపులేటి రామకృష్ణ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై కిషోర్, చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై రహమతుల్లా, ట్రాఫిక్ ఎస్సై వేణు, నాదెండ్ల, యడ్లపాడు ఎస్సైలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నకరికల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంకలగుంటలో జరిగిన కార్యక్రమంలో సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు, సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్, సత్తెనపల్లి టౌన్ సీఐ నాగమల్లేశ్వరరావు, అమరావతి సీఐ అచ్చయ్య, పెదకూరపాడు సీఐ సురేష్, నకరికల్లు ఎస్సై సురేష్, సత్తెనపల్లి రూరల్, రాజుపాలెం ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్లు రైతులకు నష్టం కలిగిస్తే ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల : ఎరువులు పురుగు మందుల అమ్మకాల విషయంలో డీలర్లు అవకతవకలకు పాల్పడి రైతు లకు నష్టం చేస్తే చూస్తూ ఊరు కునేది లేదని రైతుల పక్షాన సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తా మని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్టిఫైడ్ ఎరువులు పురుగు మందులను మాత్రమే అమ్మకాలు జరపాల్సిన డీలర్లు, నిబంధన లను అతిక్రమించి నాసిరకమైన ఎరువులను రైతులకు కట్టబెడుతున్నారని, రైతుల నుంచి ఫిర్యాదు లందుతున్నట్లు ఆయన తెలిపారు. ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు, లంచాలకు కక్కుర్తిపడి చూసి చూడనట్లు వ్యవహరించడంతో, రైతులకు పంట దిగుబడులు రాక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామంటూ ప్రగల్భాలు పలికే పాలకులు ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఎరువులు, పురుగుమందుల అమ్మకాలలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాల్సిన జిల్లా స్థాయి అధికారులు, పట్టణాలకు తనిఖీలకు వస్తున్నారనే సమాచారం ముందుగానే డీలర్లకు ఎలా అందుతుందో పట్టణ వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమించక తప్పదని అన్నారు.

తాడేపల్లిలో కాలువ నిర్మాణంతో ప్లాట్ల యజమానులకు ఇబ్బందులు

- రోడ్డు దారి కోల్పోయిన వసంత లక్ష్మీ నగర్ ప్లాట్ల యజమానులు

విశాలాంధ్ర-తాడేపల్లి : గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామ పరిధిలోని వసంత లక్ష్మి నగర్‌లో 2000 సంవత్సరం నుంచి అభివృద్ధి చెందిన వెంచర్‌లో కాలువ నిర్మాణంతో తాము ఇబ్బందులుపడుతున్నామని ప్లాట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 55/1లో ఏర్పాటైన ఈ కాలనీలో ఇప్పటివరకు 200 ప్లాట్లు అమ్ముడుపోగా, 76 ప్లాట్లు సీఆర్డీఏలే అవుట్ రెగ్యులర్ స్కీమ్(ఎల్ఆర్ఎస్) కింద మంజూరయ్యాయ న్నారు. ప్లాట్లు కొనుగోలు చేసినప్పుడు డాక్యుమెంట్‌లో 33 అడుగుల రహ దారి ఉన్నప్పటికీ, ఇటీవల ఓ రైతు అదే రోడ్డు మార్గంలో కాలువ తవ్వకాలు చేపట్టారన్నారు. ఆరు అడుగుల విస్తీర్ణంలో కాలువ తవ్వుకోవాలని స్థానిక తహశీల్దార్ చెప్పారని కానీ సదరు రైతు మాత్రం 20 అడుగుల మేర తవ్వడంతో ప్లాట్లకు రహదారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం పాలకవర్గ ఎన్నికలకు ఐదు నామినేషన్లు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు నేడు ఐదు నామినేషన్లు వచ్చాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. 29న విడుదల చేసిన ఎన్నికల షెడ్యూలు ప్రకారం జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని, ఈ సందర్భంగా 5 నామినేషన్లు వచ్చాయని, వాటిలో వైస్ ప్రెసిడెంట్‌కి 1, జాయింట్ సెక్రటరీకి 2, ఎగ్జిక్యూటివ్ బాడీమెంబర్స్‌కు 2 నామినేషన్లు వచ్చాయని తెలిపారు.

ఆస్తులకు ఆటో మ్యూటేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 1 నుంచి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తులకు ఆటో మ్యూటేషన్‌ను ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే విజయ వాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఆస్తులకు ఆటో మ్యూటేషన్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్(ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటి పన్ను, కుళాయి పన్ను పేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన అనంతరం, ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడుతుందని, ప్రస్తుతం అమలు చేయనున్న ఆటో మ్యూటేషన్ విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని, ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని తెలిపారు.

ప్రతి కౌలు రైతు సీసీఆర్సీ కార్డులు పొందేలా పనిచేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సీసీఆర్సీ కార్డులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ప్రతి కౌలు రైతుకు సీసీఆర్సీ కార్డు మంజూరు చేసే విధంగా వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పనిచేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. రైతులను ఒప్పించి కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఇచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ సహాయకులకు వీఆర్వోలకు ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను దిక్కరించినట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పొన్నూరు మండలంలో 4500 కార్డులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలంలో 2,943 మందికి మాత్రమే కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోగదాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలి

విశాలాంధ్ర-దుర్గి : ప్రజలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి నాగేశ్వర రావు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఐవిఆర్ఎస్ కాల్స్ నేపథ్యంలో దుర్గిలో జరిగిన ఇంటింటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధ్యక్షతన కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గుర్తించిన గంజాయి హాట్‌స్పాట్లపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల్లో ఉన్న అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను అధికారులు తనిఖీ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మించిన భవనాలు, ఖాళీగా వదిలివేసిన భవనాలలో కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదై, ఎక్కువ మొత్తంలో గంజాయి సరఫరా చేస్తూ లేదా అమ్ముతూ దొరికిన వారి ఆస్తులు జప్తు చేస్తామన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు స్కూళ్ల స్థాయి నుండి విశ్వ విద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థలలో ఈగిల్ క్లబ్‌లను తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. డీ-అడిక్షన్ సెంటర్లు పునరావాస సహాయం కోసం అవుట్‌రీచ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఏరియా హాస్పిటల్ నందు ఉన్న డీ-అడిక్షన్ సెంటర్ కొత్తగా ఏర్పాటైన డీ-అడిక్షన్ సెంటర్లో అవసరమైన సిబ్బందిని నియమించాల న్నారు. మాత జ్ఞానమ్మ డీ-అడిక్షన్ సెంటర్‌ను సైకియాట్రిస్ట్ నెలకు రెండు సార్లు విజిట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కలువ రవీంద్ర, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ రవి, ఎం.ప్రసూన, డిసిహెచ్ఎస్, జిపిఎస్ రాజు, సైకియాట్రిస్ట్, డిఈఓ ఆఫీసు అధికారి కేఎంఎ హుస్సేన్, ఏడీ డీవీఈఓ ఆఫీసు అధికారి డివిఎస్. వెంకటేశ్వరరావు, ఏజీ అండ్ ఎంసీ, జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి ఎం.ఉమాదేవి, జిల్లా పంచాయత్ అధికారి,పాల్గొన్నారు.

తెలియకుండా రుణాలు తీసుకున్నారు

విశాలాంధ్ర-తుళ్లూరు : తమ ప్రమేయం లేకుండా సంతకాలు చేసి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ ద్వాక్రా సభ్యులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని వెంకటపాలెం గ్రామానికి చెందిన సుప్రజా మహిళా సంఘం సభ్యులు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. నూతలపాటి ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు..సుప్రజా మహిళా సంఘం సభ్యులు 10 మంది బ్యాంక్ నుంచి రూ.20 లక్షలు రుణం తీసుకున్నారు. ఒక్కొక్కరు రూ. 1,80,000లు చొప్పున పంచుకున్నారు. రూ.2 లక్షలు పొదుపు నిమిత్తం బ్యాంకులో జమ చేశారు. జనవరి 1,2022 నుంచి ప్రతి నెలా రూ.6,100లు రుణ వాయిదాలు బ్యాంకుకు చెల్లిస్తున్నారు. డిసెంబర్ 1,2024 నాటికి మొత్తం రుణం చెల్లించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించినా బ్యాంకు నుంచి రూ.15 లక్షల 42 వేల 739లు చెల్లించాలని బ్యాంక్ నుంచి సభ్యులకు నోటీసులు వచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు. అంతేకాకుండా యానిమేటర్ సమాధానం, మరో ఇద్దరు మా ప్రమేయం లేకుండా సంతకాలు చేసి రూ 3,40,000లు తీసుకున్నారని, అదేమని నిలదీస్తే జులై 22న రూ. 40 వేలు, 26న రూ. 68,444లు, 27న రూ.44,032లు చొప్పున బ్యాంకులో చెల్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమాలపై ప్రశ్నిస్తే తిట్టడంతో పాటు మీ పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరిస్తున్నారని, విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం వల్లభరావుపాలెం, నందూరు గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాల కులు వి.రామకోటేశ్వరి పాల్గొని రైతు లకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన (పంటల భీమా) గురించి అవగాహన కల్పించారు. వల్లభరావుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఢిల్లీ నుంచి వచ్చిన ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన ఆర్థిక సలహాదారు వైభవ్ శర్మ పాల్గొని పంటల బీమా గురించి రైతులు అభిప్రాయాలను అడిగి తెలుసు కుని పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల భీమా గ్రామం యూనిట్‌గా కాకు ండా రైతుకు వ్యక్తిగతంగా లబ్ధి చేకూరే విధంగా భీమ వర్తింపచేయాలని కోరారు. పంట కోసం అనంతరం 15 రోజులు (కుప్పలు వేసే వరకు) పోస్ట్ హార్వెస్ట్ నష్టాన్ని కూడా బీమా వర్తింపచేయాలని రైతులు కోరారు. కౌలు రైతులు కూడా పంట రుణం పొందితే పంటలకు భీమ వర్తింప చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందు తున్న రైతులకు పంట బీమా గురించి అవగాహన కల్పించి ప్రీమియం కట్టించు కోవాలని సూచించారు. సిహెచ్ తిరుమలా దేవి ఏడీఏ గుం టూరు మాట్లాడుతూ పంట కోసిన అనంతరం ప్రకృతి వైపరీ త్యాల ద్వారా(ఫైర్ యాక్సిడెంట్) జరుగు నష్టాలకు కూడా బీమా వర్తింప చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరావు మాట్లా డుతూ ప్రతి ఆర్ఎస్ కేలో సొసైటీలో యూరియా ఇండెంట్ పెట్టడం జరిగిందని చెప్పారు. వ్యవసాయ విస్తరణ అధికారి గ్రేడ్-1 ఐ.శ్రీకాంత్, గ్రేడ్-2 డి.యామిని, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకయ్య, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ సిబ్బంది ఎంపీఈవో షేక్ రేష్మ, ఎస్. సురేష్ బాబు, రైతులు హాజరయ్యారు.

నారా లోకేష్ స్ఫూర్తితో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వారిచే బుధవారం మంగళగిరి మండలం నవు లూరు గ్రామం లోని పాత వాటర్ ట్యాంక్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు ఇంటి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వైద్య బృందాన్ని జవ్వాది అభినందించారు. అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితంగా కంప్యూటర్‌పై పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రూ. 600లకే కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్ రావు యాదవ్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, చావలి ఉల్లయ్య హాజరై ప్రసంగించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వ ర రావు, పొన్నం శ్రీనివాసరావు, నాగేశ్వరావు, వైలా రవి, పేరుబోయిన వెంకటేశ్వరావు, సుబ్బానాయక్‌లు పాల్గొన్నారు.

నిసార్‌తో కనివిని ఎరుగని అద్భుతాలు

విశాలాంధ్ర-గుంటూరుకలెక్టరేట్ : ద్వంద్వ ఫ్రీక్వెన్సీలతో ప్రపంచ అంతరిక్ష, భౌగోళిక పరిశోధనల్లో నిసార్ శాటిలైట్ కనీవినీ ఎరుగని అద్భుత విజయాలు సాధించనుందని ప్రముఖ శాస్త్రవేత్త చందు సాంబశివరావు అన్నారు. చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్, ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.శాంతమూర్తి ఆధ్వర్యంలో కోపల్లి జయకర్ బాబు మోడరేటర్‌గా అంతరాలు తొలగించు అంతరిక్షం బ్యానర్‌పై 'ఏ గేమ్ చేంజర్ శాటిలైట్-నిసార్' అనే అంశంపై జూమ్ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ నిసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్‌ను జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్(జీఎస్ఎల్‌వీ-ఎఫ్16) రాకెట్ అన్నారు. ద్వంద్వ ఫ్రీక్వెన్సీలను ఉపయోగించే మొదటి రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహమని, ఇది రిమోట్ సెన్సింగ్ కోసం భూమిపై సహజ ప్రక్రియలను గమనించడానికి ఉపయోగపడుతుందన్నారు. స్పేస్ కిడ్స్ ఇండియా సీఈఓ కె.శాని మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంతరిక్ష ప్రయోగాలతో అద్భుతాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారణాసి దుర్గాప్రసాద్, డాక్టర్ కేశాని, ఖైరిశెట్టి మల్లిఖార్జున, శ్రీనివాస్, డాక్టర్ లెనిన్ బాబు, కోహిల్ ముద్ది, పార్థసారథి, గాయత్రి సాయి, రామ్, కాపిరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు పునరంకితం అవ్వాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వివిధ ప్రైవేట్, కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే మాధవి తన క్యాంపు కార్యాలయంలో పీ-4 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని, అటువంటి వ్యక్తులు ముందుకు వస్తే, మార్పు ఖాయమన్నారు. ఉపాధ్యా యులుగా మీరు బంగారు కుటుంబాలను దత్తత తీసు కోవాలని, మీ పాఠశాలల, కళాశాలకు వచ్చే బంగారు కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, విద్యాపరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమా న్యాలు మాట్లాడుతూ బంగారు కుటుంబాలకు సహాయం అందించటానికి సిద్ధంగా ఉన్నామని, పేద విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఓబులేసు, వివిధ పాఠశాల, కళాశాల యాజమాన్యం, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

పెడన కౌన్సిల్‌లో ప్రొటోకాల్ రగడ

విశాలాంధ్ర-పెడన: పెడన ప్రోటోకాల్ కు సంబంధించిన అంశంపైజరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో 12వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా.శివపావని కి పట్టణ 9వ వార్డు వైసిపి కౌన్సిలర్ గరికి ముక్కు చంద్రబాబుకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఆర్పి లకు ట్యాబ్లు పంపిణీలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందన్న విషయాన్ని అజెండాలో 15 అంశంగా చేర్చడం పట్ల ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ అంశంపై చంద్రబాబు మాట్లాడుతున్న ఆరోపణని శివపావని ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కౌన్సిలర్ అయిన తనకు చెప్పకుండా వైసీపీకి చెందిన ఇన్చార్జితో, తన వార్డుకు చెందిన వారిని ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించి వార్డు కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా ఏకచత్రాధిపత్యాన్ని ప్రదర్శించారని ప్రశ్నించారు. ప్రోటోకాల్ ఉల్లంఘన చట్ట విరుద్ధమని చంద్రబాబు వాదించగా వైసీపీ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో చట్ట విరుద్ధమైన పనులు అనేకం జరిగాయని జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా శివ పావని వాదించారు. ప్రోటోకాల్ ఉల్లంగనకు గురైందని భావిస్తే కలెక్టర్కు ఫిర్యాదు చేయలే గాని దానిని అజెండాలో అంశంగా చేర్చకూడదని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశంపై తాను డీసెంట్ ఇస్తున్నట్లు శివపావని ప్రకటించగా డీసెంట్ గురించి పట్టించుకోకుండా ఈ అంశంపై తీర్మానం చేయాలని చంద్రబాబు చైర్పర్సన్ కు సూచించారు. కాగా చేనేత ప్రాముఖ్యత తెలియజేసే విధంగా పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట చేనేత మగ్గం నమూనా, నేతన్న లోగోలను ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయింపు అంశాన్ని శివ పావని వ్యతిరేకించారు. మగ్గం నమూనా నేతన్న లోగోలను ఏర్పాటుకు ప్రధాన రహదారుల ప్రక్కన మున్సిపాలిటీ స్థలాలు ఉన్నాయని ఆమె ప్రశ్నించగా లేవని కమిషనర్ బదులు ఇచ్చారు. లేనప్పుడు వాటికి స్థలం ఎలా కేటాయిస్తారని ఆమె ప్రశ్నించారు. ఆర్ అండ్ బి స్థలాలు, ఎన్ హెచ్ స్థలాలలో వాటి ఏర్పాటుకు ఎన్ఓసి ఇవ్వాలని ఆర్ అండ్ బి ఎన్ హెచ్ అధికారులను కోరతామని కమిషనర్ చెప్పగా ఎవరైతే వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారో వారే నేరుగా ఎన్ ఓ సి కోసం ఆర్ అండ్ బి ఎన్ హెచ్ అధికారులను సంప్రదించవలసి ఉంటుందని అన్నారు. ఈ విషయంలో మున్సిపాలిటీకి సంబంధం లేదని అన్నారు. మున్సిపాలిటీకి సంబంధం లేని ఈ అంశంపై కూడా తాను డీసెంట్ తెలుపుతున్నానని ఆమె ప్రకటించారు. పట్టణంలోని టిఫిన్ భోజనం హోటల్ లను ప్రతి రోజు తనిఖీ చేయాలని చంద్రబాబు కమిషనర్ కు సూచించారు. తనిఖీలు లేకపోవడంతో హోటళ్ల నిర్వహణ అధ్వానంగా తయారయిందని అన్నారు. హోటల్ యజమానులు పరిశుభ్రత గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. వినియోగదారులకు నాసిరకం నూనెలతో తయారైన పదార్థాలు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులను రప్పించి పట్టణంలోని హోటల్ లను తనిఖీ చేయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. పాత కూరగాయల మార్కెట్ రోడ్డు నిర్మాణ విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని 17 వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్, పాలిథిన్ క్యారీ బ్యాగులు పట్టణంలోనికి రాకుండా మున్సిపాలిటీ పరంగా చర్యలు తీసుకోవాలని శివ పావని సూచించారు. పాలిథిన్ క్యారీ బ్యాగులు వాడే వ్యాపారులకు 2500 రూపాయలు జరిమానా విధించాలని సమావేశం తీర్మానించింది. చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండాలోని 16 అంశాలను ఆమోదించారు వీటిలో రెండు అంశాలపై కౌన్సిలర్ శివ పావని డీసెంట్ ఇచ్చారు. కమిషనర్ ఎల్ చంద్రశేఖర్ రెడ్డి టి పి ఓ సృజనకుమారి ఏఈ రామాంజనేయులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరి కిషోర్ పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్ కావేటికి మూడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ న్యాయ నిపుణులు మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి, అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయ వాదానికి చేసిన విశేష కృషికి గాను 2025లో మూడు ప్రతిష్టాత్మక ప్రపంచ పురస్కారాలతో సత్కరించారు. నెల్సన్ మండేలా అవార్డు, ఆక్స్‌ఫర్డ్, యునైటెడ్ కింగ్‌డమ్ నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో డాక్టర్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఈ అవార్డును అందజేశారు. "మండేలా పేరు మీద గౌరవించబడటం న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని డాక్టర్ కావేటి తన స్వీకార ప్రసంగంలో అన్నారు.

నేటి విద్యార్థులే రేపటి నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంచుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని నార్త్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కే స్రవంతి రాయ్ అన్నారు. గాంధీనగర్ లోని చిట్టూరి హైస్కూల్లో బుధవారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో నాయకత్వం ప్రతి వ్యక్తికి అవసరమైన ప్రాధాన్యమైన నైపుణ్యం అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వల్ల వారు భవిష్యత్తులో సమర్థవంతమైన పౌరులుగా, బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగగలుగుతారన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పరిసరాలు, అవకాశాలు, ప్రేరణ ద్వారా అభివృద్ధి చెందుతాయన్నారు. విద్యాసంస్థలు విద్యార్థుల్లో ఈ లక్షణాలను గుర్తించి, అభివృద్ధి చేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రిన్సిపాల్ పి. హారిక మాట్లాడుతూ వివిధ రకాల కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములను చేయటం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు తమ పాఠశాల కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో ఇటీవల నూతనంగా ఎంపిక జరిగిన స్కూల్ హౌస్ లీడర్లు, వివిధ యూనిట్ లీడర్లు, హౌస్ కెప్టెన్ లకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటిస్తూ ఏసీపీ సుజాత రాయ్ వారికి బ్యాడ్జీలు అందించారు. స్కూల్ వైస్ ప్రెసిడెంట్ యు వి పుల్లారావు, సెక్రటరీ డి సుజాత, ట్రెజరర్ జి గంగాధర్, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, ఓంకార నరసింహం కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చంద్రకళకు గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర-గుడివాడ : జాతీయస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్ చంద్రకళ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గోల్డ్ మెడల్ సాధించిన చంద్రకళను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల కర్ణాటకలో జరిగిన నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారిణి సిరా చంద్రకళ 75 కేజీల విభాగంలో 215 కేజీల బరువును ఎత్తి గోల్డ్ మెడల్ సాధించి చెత్తా చాటిందన్నారు. క్రీడాకారులను తయారుచేసే ఘనిగ రూపాంతరం చెందిన ఎన్టీఆర్ స్టేడియం ప్రతిభగల క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి క్రీడాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కోచ్ వెంకటేశ్వరరావు, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ సుపరిపాలన తో తొలి అడుగులు వేస్తూ ముందుకు సాగుతుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నాగేశ్వరరావు పేట గ్రామపంచాయితీ పరిధిలోని జానకిరామపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు తాతా రాజా అధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి, వారి సమస్యల గురించి క్షున్నంగా అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంపలగూడెంలో 'పోలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం గ్రామం లో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వల్లభనేని .హరీష్ కుమార్ రైతులతో చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిహరీష్ కుమార్, తాసిల్దార్ వి.రాజకుమారి, ఏఈఓకార్తిక్ , వి ఏ ఏలు ప్రతాప్, కీర్తి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో సుపరిపాలనకు తొలిఅడుగు

విశాలాంధ్ర-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం బుధవారం చల్లపల్లిలో 65, 66 బూత్ల పరిధిలో జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేసి ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, నేతలు మోర్ల ప్రసాద్, షేక్ నబీఘోరీ, అంబటి భువనేశ్వరరావు, వేముల హరికృష్ణ, షేక్ జాబీర్, షేక్ ఇబ్రహీం, కోట సత్యనారాయణ, బి.కనకదుర్గ, బోలెం నాగమణి, కుంభా కృష్ణ, దిల్షాద్ నజరానా, పఠాన్ జిలానీ, బెల్లంకొండ పోతురాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో 3వ బూత్ లో బుధవారం "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం

నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు, పెండింగ్ లో ఉన్న వాటిని నోట్ చేసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఉప సర్పంచ్ నాంజీ, టీడీపీ నాయకులు జీళ్ళ శ్రీనివాస్, మాదాసు విజయ్, కో కన్వీనర్ అరేపల్లి డాంగే కుమార్, టి. సూరిబాబు, వార్డు సభ్యుల కొడాలి సాంబశివరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.